




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

శనివారం 11 మే 2024 పేజీలు 8


## నేటి సాయంత్రంతో
# ప్రచారానికి తెర

హోరాహోరీగా సాగిన
లోక్‌సభ ఎన్నికల ప్రచారం
ఉమ్మడి జిల్లాను చుట్టేసిన కీలకనేతలు

**హోరాహోరీగా సాగిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. శనివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగియనుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, వారి తరపున స్టార్ క్యాంపెయినర్లు ప్రచారాన్ని హోరెత్తించారు. ఉమ్మడి జిల్లాలోని లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రధాన సమస్యలను ప్రచారంలో తెరమీదకు తెచ్చారు. ప్రచార సరళిలోనూ ఈసారి స్పష్టంగా మార్పు కనిపించింది.**

**నిజామాబాద్**

హోరాహోరీగా సాగిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. శనివారం సాయంత్రంతో ప్రచార గడువు ముగియనుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, వారి తరపున స్టార్ క్యాంపెయినర్లు ప్రచారాన్ని హోరెత్తించారు. ఉమ్మడి జిల్లాలోని లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రధాన సమస్యలను ప్రచారంలో తెరమీదకు తెచ్చారు. ప్రచార సరళిలోనూ ఈసారి స్పష్టంగా మార్పు కనిపించింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లకు చేరువయ్యేందుకే అన్ని పార్టీల నాయకులు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. బహిరంగ సభలను తగ్గించిన పార్టీలు కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోల ద్వారా ప్రచారాన్ని హోరెత్తించాయి. స్టార్ క్యాంపెయినర్లు సైతం సమ్మేళనాలు, రోడ్‌షోలకే ప్రాధాన్యమిచ్చి ప్రచారం నిర్వహించడం ఈసారి మారిన సరళికి నిదర్శనం. వీటికి తోడు పార్టీల మ్యానిఫెస్టోలు, నినాదాలు, లోకల్ మ్యానిఫెస్టోలతో పాటు ప్రధాని మొదలు సీఎం, మాజీ సీఎం, ఆయా పార్టీల స్టార్ క్యాంపెయినర్ల సంభాషణల వీడియోలను సోషల్‌మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సప్ గ్రూప్‌ల ద్వారా తమ వాణిని అభ్యర్థులు విస్తృతంగా ఓటర్ల దరికి చేర్చారు. ఓటర్లను అభ్యర్థిస్తూ వాయిస్ మెసేజెస్ ముంచెత్తాయి.

## సీఎం రేవంత్ రెడ్డి యంగ్ డైనమిక్ లీడర్




- జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్

మిగతా 3లో...

# అబద్దాలతోనే అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్

- సెంట్రల్‌లో బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఉండదు
- బిజెపి, కాంగ్రెస్‌లు రెండు ఒక్కటే
- నేను గెలిస్తే ప్రత్యేక నిజామాబాద్‌లో అభివృద్ధి
- "మీట్ ది ప్రెస్"లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

**కాంగ్రెస్ బిజెపిలు రెండు జోడు పార్టీలే. మా పార్టీ అధినేత చేప్పినట్లు పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక పార్టీలతే హవా ఉంటుంది. కాంగ్రెస్ డెబ్బై ఏళ్లలో బిజెపి పదేళ్లలో చేసింది శూన్యమే. కాంగ్రెస్ తప్పుడు గ్యారంటీలను చూపించి శాసన సభ ఎన్నికల్లో గెలిచింది. ఈ అయిదు నెలల్లో తప్పుడు వాగ్దానాలు అని ప్రజలు గ్రహించారు. పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కే నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు పట్టం కడతారు అని నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో "మీట్ ది ప్రెస్)లో పాల్గొని అయన మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి బ్కెర శేఖర్ అధ్యక్షతన జరిగిన మీట్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సవాదనంగా సమాధానం చెప్పారు.**



**(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి-ఎడ్ల సంజీవ్)**

**పంచరెడ్డి శ్రీకాంత్ (ఐ న్యూస్) : దేశవ్యాప్తంగా మోడీ హవా ఉంది కదా. ఈ తరుణంలో మీరు గెలుస్తామని ఏలా చెపుతున్నారు..?**

**బాజిరెడి గోవర్ధన్ :** మోడీ హవా అంటు ఏమి లేదు. కొందరు దానిని అలా ప్రచారం చేస్తున్నారు. అవినీతి నిర్మూలన ముఖ్యం కాదు, కులం, మతం అంటు మత రాజకీయాలు చేస్తున్నారు. నిజామబాద్ ఎంపి అరవింద్ అయిదేళ్ల కాలంలో పార్లమెంట్‌లో ఒక్క సమస్యపై కూడా చర్చించలేదు. కనీసం ప్రస్తావించిన పాపాన పోలేదు. పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క సమస్యను పరిష్కారించలేదు. పసుపు బోర్డు అని చెప్పి అయిదేళ్లు అయిన అది ముందుకు పడలేదు. గల్ఫ్ పాలసీని సంగతి వదిలేసారు. ప్రతినిత్యం గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తానని చెప్పి నామ మాత్రంగా పెట్టి చేతులు ఎత్తివేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ అన్నారు. కానీ ఏ ఒక్క నిరుద్యోగికి స్కిల్‌పై శిక్షణ ఇవ్వలేకపోయారు. నియోజక వర్గంలోని షుగర్ ఫ్యాక్టరీలది అదే దారి. ఎన్నికల్లో ప్రచారం కోసం ఉపయోగించుకున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది కాబట్టి పార్లమెంట్ నియోజక వర్గానికి ఏంతో చేయవచ్చు. చివరకు ఎంపి లాండ్స్ కూడా ఏం చేసారో ఎవరికి అర్థ కాదు. కాని రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలో నియోజక వర్గాలలో ఏన్నో రకాలుగా రోడ్డు, భవనాలు, ప్రాజెక్టులను అభివృద్ధి చేసాం. నేను డిచ్‌పల్లికి డీగ్రీ కళాశాల తీసుకువచ్చాను. ఒక ఐటిఐ ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కేసీఆర్ అప్పు చేసాడని చెపుతున్నారు. చేసింది 3.50లక్షల కోట్లు అయితే 50 లక్షల కోట్ల అభివృద్ధి చేసారు.

అభివృద్ధి గురించి మాట్లాడారు కానీ అప్పుల గురించి మాత్రం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మోడిని నేను అడుగుతున్నా స్విస్ బ్యాంక్ బ్లాక్ మనీ ఏమైంది. ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఏవి.? 56 వేల కోట్లు ఉన్న అప్పు పదేళ్లలో వంద వేల కోట్లకు ఏలా పెరిగింది. హిందుయిజం పేరుతో యువతను తప్పుదారి పట్టిస్తున్నారు. బిజెపి ఎంపిల, ఎమ్మెల్యేల పిల్లలు మాత్రం చదువుకుంటారు. విదేశాల్లో ఉంటు వ్యాపారాలు చేస్తారు. కానీ బిసిలు ఎస్సీల పిల్లలు మాత్రం రామజపం చేసుకుంటు రోడ్ల మీద జండాలు పట్టుకుంటు తిరగాలా. ఇదే బిజెపి తీరు.

మిగతా 2లో...

# అబద్దాలతోనే అధికారంలోకి...(మొదటిపేజీ తరువాయి)




**విజ్ఞేష్ (సాక్షి టీవి) : నిజామాబాద్ ఎంపిగా గెలిస్తే పార్లమెంట్ అభివృద్ధికి మీ ప్రణాళిక ఏమీటీ.?**

**బాజిరెడ్డి గోవర్ధన్ :** నాకు నిజామాబాద్ జిల్లాపై పూర్తిగా పట్టు ఉంది. ఆర్మూర్ ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు ఆర్మూర్ అభివృద్ధి కోసం ముఖ్యంగా రోడ్లు వేసాను. బాన్సువాడలో పని చేసా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా రెండు సార్లు పని చేసాను. ముఖ్యంగా నకిలీ ఏజంట్ల వ్యవస్థను రూపుమాపి, గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వారి కోసం నైపుణ్యం కలిగిన శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తాను. వరంగల్ తరహాలో మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తాను. ప్రజా అవసరాల నిమిత్తం కావాల్సిన ప్రతి పనిపై దృష్టి పెడతాను.

**మండే మోహన్ (భారత్ టుడే టీవి) : మాజీ ఎంపి, ఎమ్మెల్సీ కవిత ఫోటో లేకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఏందుకు.;**

బాజిరెడ్డి గోవర్ధన్ : అది తప్పు. తప్పకుండా ఆమె ఫోటో ఉంది. ఆమె మా పార్టీ మహిళ నాయకురాలు. ప్రచార సారథి కూడా ఆమె లేకపోవడం మాకు కూడా పెద్దలోటు. బిజెపి ఎంపి అయిన అరవింద్‌ను ఈ ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన ఒడిస్తానని సవాల్ చేసారు. ఆమెకు బయపడి కవితపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. నాకు కవిత పూర్తి మద్దతు ఉంది. ఆమె సోషల్ మిడియా బృందాలు అన్ని నా కోసం ఇక్కడ పని చేస్తున్నాయి. ఆమె ఆదేశాల మేరకు పనులు కూడా చేస్తున్నాం.

**బొబ్బిలి నర్సయ్య (డిడి టీవి): పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ జిల్లాకు కనీసం ఇంజనీరింగ్ కాలేజ్, మహిళ కాలేజ్ తెలేకపోయారని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి అంటున్నారు. దీనికి మీ సమాధానం.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : 1981లో పంచాయతీ సమితి అధ్యక్షుడు చేసాడు జీవన్‌రెడ్డి. 1983లో వచ్చిన ఎన్నికల్లో పోటీ చేసాడు. మొన్నటికి మొన్న ఎమ్మెల్యేగా ఒడిపోయాడు. ఎమ్మెల్సీగా ఉన్నప్పటికి మళ్లీ ఎంపిగా పోటీ చేస్తున్నాడు. కుటుంబ సభ్యుల్లోని వారినే కౌన్సిలర్‌గా, ఎంపిటీసీగా, మున్సిపల్ చైర్మన్‌గా ఇలా ఎక్కడ ఏ పదవి ఉన్న అయన కుటుంబానికి లేదా బంధువులకు కావాలి అనుకునే వ్యక్తి. అలాంటి వ్యక్తి ఆరుసార్లు ఎమ్మెల్యే రెండుసార్లు మంత్రిగా ఉండి ఏం చేసారో సమాధానం చెప్పమనండీ. స్థానికంగా ఎస్సీ, ఎస్టీ, బిసిలను ఎదగకుండా చేసిన చరిత్ర అయనది. పదేళ్ల బిఆర్ఎస్ జగిత్యాలను ఏంత అభివృద్ధి చేసిందో అక్కడికి వెళితే తెలుస్తుంది.

**పార్లమెంట్ స్థానంలో కీలకంగా ఉన్న మైనారిటీ ఓట్లు బిఆర్ఎస్‌కు వస్తాయా లేక ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది దీనిని ఏలా తీసుకుంటున్నారు.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : ఇటీవల ప్రియంకగాంధీ హైదరాబాద్ మీటింగ్‌లో మాట్లాడుతూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ బిజెపి ఏజంట్ అని చెప్పారు. ఈ సందర్భంలో ఎంఐఎం ఏటువైపు అనేది వాళ్లు తెల్చుకోవాలి. ఎంఐఎం లీడర్లు ఏం చెప్పిన మైనారిటీ నాయకులు, కార్యకర్తలు మొత్తం బిఆర్ఎస్ వెంటే ఉన్నారు. తప్పకుండా మైనారిటీలు అంతా బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారు.

**ప్రైవేటీకరణ పెరుగుతుండగా మరోవైపు నరేంద్రమోడీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్నారు. మీరేమంటారు.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : మీరు చెప్పినట్లు ఒకవైపు ప్రవేటీకరణ పెరుగుతుంది. కానీ ఇవేవి పట్టించుకోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీల, బిసిలను అణిచి వేస్తున్నారు. మరోపక్క రాజ్యాంగాన్ని మారుస్తామని చెపుతున్నారు. బిఎస్ఎన్ఎల్, రైల్వేలను, ఎల్ఐసి ప్రైవేట్ అప్పగించే ప్రక్రియ చేస్తున్నారు. నిజానికి ప్రజల సంక్షేమం మరిచి బడా వ్యాపారులకు కట్టబెడుతుంది. మోడీ మాటలు నోటీ మాటలే తప్పా చేతలు కావు.

**అమిత్‌షా కానీ రేవంత్‌రెడ్డి గానీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే పోటీ ఉందని చెబుతున్నారు. దీనికి మీరేమంటారు.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : బిజెపి, కాంగ్రెస్‌లు దోస్తులు. ఒకరికి ఒకరికి మద్య సయోద్య ఉంది, అందుకే అలా మాట్లాడుతారు. నిజానికి బిజెపిని ఎక్కువ స్థానాల్లో ఒడిరచింది బిఆర్ఎస్ మాత్రమే.

**బిజెపి, బిఆర్ఎస్ కలిసే పని చేస్తున్నయని చెపుతున్నారు. నిజమేనా.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సొంత కూతురును జైలు పెట్టింది బిజెపి. అలాంటి పార్టీతో ఏలా కలిసి ఉంటారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పుడు మాటలు చెప్పి అబద్దాలతో అధికారంలోకి వచ్చారు. ప్రజలు నమ్మి మోసపోయారు. అది ఇప్పటికే ప్రజలకు అర్ధం అయింది. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ అప్పగిస్తారు.

**జిల్లాలో వ్యవసాయం తర్వాత బీడీ పరిశ్రమ కీలకం. కానీ ఇప్పుడు పూర్తిగా తరలిపోతుంది. కార్మికులకు ప్రయత్యామ్నాయ ఏర్పాట్లు ఏం చేస్తారు.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : బీడీ పరిశ్రమపై పూర్తి పట్టు ఉండటంతోనే కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రతి కార్మికురాలికి రూ.2 వేల ఆర్థిక సహాయం ప్రతినెల అందించారు. ఈసారి అధికారంలోకి వస్తే రూ.3 వేలు ఇచ్చే ఆలోచన ఉంది. కానీ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసి రూ.4 వేలు ఇస్తామంటే అటువైపు ఓటు వేసారు. వారి కోసం ప్రత్యామ్నాంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాం. మొదటి నుంచి కాంగ్రెస్, బిజెపిలు కార్మికుల పట్ల చిన్నచూపుతోనే ఉన్నాయి.

**బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యంగాన్ని మారుస్తాం అంటున్నారు. దీనిపై మీ కామెంట్.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : రాజ్యంగం అనేది వివిధ దేశాల్లోని రాజ్యాంగాలను పరిశీలించి కొత్తగా ఏర్పాడిన దేశాల్లో అమలు చేసుకుంటారు. అలాగే మన దేశ రాజ్యంగం కూడా రాసరు. దీనిని మార్చడం అంతా సులువు కాదు. అందుకే అసలు విషయం అర్థం చేసుకొని ప్రజలే బిజెపిని మారుస్తున్నారు.

**బిఆర్ఎస్ గెలిస్తే సెంట్రల్‌లో బిజెపికి మద్దతు ఇస్తుందని మైనారిటీలలో ప్రచారం ఉంది.**

బాజిరెడ్డి గోవర్ధన్ : బిజెపికి మద్దతు ఇచ్చేది లేదు. ఒక విషయాన్ని గమనించాలి. ఓట్ల కోసమే ఈ తప్పుడు ప్రచారం మాత్రమే. మైనారిటీలు బిఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే పరోక్షంగా అది బిజెపి మేలు చేస్తుంది. కాబట్టీ మైనారిటీలు బిఆర్ఎస్‌కే ఓటు వేస్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసారో బిజెపి చెప్పాలి. కానీ బిఆర్ఎస్ రాష్ట్రంలో రూ.2 వేల కోట్లతో ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. నేను పక్క సెక్యులర్‌వాదిని. జీవన్‌రెడ్డి పేరుకే సెక్యులర్. గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అరవింద్‌కు మద్దతు ఇచ్చారు. అయనే మొన్న మీటింగ్‌లో ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. కాబట్టి ఎప్పటికి బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఉండదు.

**పార్లమెంట్ పరిధిలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్, బిజెపిలు చెపుతున్నాయి. వీటిపై బిఆర్ఎస్‌గా మీ ఎజండా ఏమిటీ.?**

బాజిరెడ్డి గోవర్ధన్ : 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, టీడీపీ, బిజెపిలు ఫ్యాక్టరీల విషయంలో హామీ ఇస్తునే వస్తున్నాయి. కానీ ఎక్కడ కూడా ఒక్క అడుగు ముందుకు పడలేదు. కేసీఆర్ ప్రత్యేకంగా కమిటీ వేసి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగింది. దీనిపై ప్రత్యేక నివేదిక ఇచ్చాం. కానీ ప్రైవేట్ వ్యక్తి కారణంగా కొంత జాప్యం జరిగింది. అలాగే రైతులే నడుపుకోవాలని అందుకే అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని కేసీఆర్ చెప్పారు. కానీ రైతులు ముందుకు రాలేదు.

## జెడ్పి సమావేశం వాయిదా

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 10:**



జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా, కోరంకు సరిపడా సంఖ్యలో సభ్యులు హాజరు కాకపోవడంతో గంట పాటు వేచి చూశారు. నిర్ణీత సమయం గడిచినప్పటికీ కోరం లేకపోవడంతో జెడ్పి చైర్మన్ సూచన మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సీ.ఈ.ఓ ఉష ప్రకటించారు. తిరిగి ఎప్పుడు సమావేశం నిర్వహించేది తదుపరి తెలియజేస్తామని సూచించారు.

## కోటపాటి విస్తృత ప్రచారం

**జక్రాన్ పల్లి ప్రజాజ్యోతిమే 10:**



జక్రాన్ పల్లి మండలం లో BJPఅభ్యర్థి ధర్మపురి అరవింద్ కు మద్దతుగా ఈరోజు %దీబ్రీ% రాష్ట్ర నాయకులు కోటపాటి నరసింహం నాయుడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని తొర్లికొండ, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలుసుకొని కేంద్రంలో మరొక్కసారి నరేంద్ర మోడీని బలపరచాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలంటే, దేశ ప్రజల భద్రత, నిజాయితీ పరిపాలన, ఇతర దేశాలలో భారత్ తలెత్తుకొని తిరగాలంటే మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో మన యువకులు పెద్ద ఎత్తున వలస పోయిన వారి భద్రత వారికి అక్కడ ప్రతి దేశంలో "ఇండియన్ పీపుల్స్ ఫోరం" శాఖలు పెట్టి ఆదుకుంటున్నది %దీబ్రీ% పార్టీ మాత్రమే నిజామాబాద్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ 24/7 హెల్ప్ లైన్ పెట్టి వారికి ఏ సహాయం కావాలన్నా అందుబాటు లో ఉంటూ సేవ చేస్తున్న వ్యక్తి %వీూ% అరవింద్ కాబట్టి మరొకసారి అరవింద్ ను గెలిపించాల్సిందిగా కోరారు.మరియు నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ద్వారా స్థానికులకు వేలాది ఉద్యోగాలు లభించాలన్నా, అరవింద్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని కోటపాటి తెలిపారు.%దీబ్రీ% జిల్లా నాయకుడు కొక్కుల విద్యాసాగర్ మరియు కోటపాటితో పాటు రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సంజీవ్ గౌడ్, ఈర్ల భూమేశ్వర్, కోచింగ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా మహాత్మా బసవ జయంతి

కోటగిరి, మే 10, ప్రజా జ్యోతికోటగిరి మండలంలో బస్వాపూర్ లింగాపూర్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం బసవ జయంతి సందర్భంగా బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర మహారాజ్ కి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ లింగాపూర్ సర్పంచ్ దేగం హనుమంత్, లింగాయత్ యూత్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు తప్పక యూనియన్‌లో చేరండి

సిరికొండ, మే 10 (ప్రజా జ్యోతి)

ప్రతి గ్రామంలో వికలాంగులు ఉన్నారని,వారందరు తప్పక యూనియన్ లో చేరాలని తెలంగాణ వికలాంగుల వేదిక సిరికొండ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో మండల వికలాంగుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ.... వికలాంగుల సమస్యలను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవరు పట్టించుక్కవడం లేదని,మనకు మనమే సమస్యల పరిష్కారం చేసుకోవాలని,అందుకు తప్పకుండా ప్రతి ఒక్కరు ఈ వికలాంగుల యూనియన్‌లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజశ్రీ,కోశాధికారి మంజుల,కార్యదర్శి సఫీయా బేగం, సునుగురి భాగ్య,కెఎన్ గౌడ్,సంతోష్,ఆంజనేయులు,వికలాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు



**రుద్రూర్, మే 10 (ప్రజా జ్యోతి) :** దత్త జయంతిని పురస్కరించుకొని రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్ గ్రామంలో గల శ్రీ స్వయంభు బసవేశ్వర ఆలయం వద్ద శుక్రవారం దత్త జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో దాత్తత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పరమేష్ మహారాజ్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**సిరికొండ, మే 10 (ప్రజా జ్యోతి)**



మండలంలోనివర్జిన్ తాండాకు చెందిన బాదావత్ రవి 42 అనే రైతు శుక్రవారం వుండటం 6 గంటల ప్రాంతంలో తన పొలం వద్ద బోర్ కి కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి స్తంభం ఎక్కి కరెంట్ వైర్లని చెక్ చేస్తుండగా ఈ విషయం తెలియక అదే సమయం లో తాండా కి చెందిన మరో వ్యక్తి బనావత్ గణపతి 25 మీద పొలం వద్ద గోడ కట్టడానికి నీరు అవసరం ఉంది అని ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయాడని ఎస్సై రమేష్ తెలిపారు. సదరు వ్యక్తి కరెంట్ స్తంభానికి వెలాడుతు ఉందని,ఆయన భార్య బాధవత్ లలితా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం నిమిత్తం నిజామాబాద్ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు.

## ఎడ్యుకేషనల్ లీడర్ అవార్డు అందుకున్న విద్య ప్రవీణ్ పవార్







**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మే10:** హైదరాబాద్ లోని బంజారా హిల్స్ రాడిసన్ బ్లూ ప్లాజా హాల్ లో టైం టు గ్రో మీడియా వారు నిర్వహించిన 20 వ ఎడ్యుకేషనల్ సమ్మిట్ (విద్య సదస్సు) లో భాగంగా ఆర్మూర్ పట్టణం లోని విద్య హైస్కూల్ అధినేత విద్య ప్రవీణ్ పవార్ కి విద్యా రంగం లో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఎడ్యుకేషనల్ లీడర్ అవార్డు ను ప్రదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టైం టు గ్రో మీడియా వ్యవస్థాపకులు మన్మీత్ ఖురణ,తెలంగాణ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, సిల్వర్ ఓక్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సీతా మూర్తి, తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పాఠశాలల డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి యంగ్ డైనమిక్ లీడర్

### - జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్



రుద్రూర్, మే 10 (ప్రజా జ్యోతి) : సీఎం రేవంత్ రెడ్డి యంగ్ డైనమిక్ లీడర్ అని, ప్రజలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ అన్నారు. గురువారం రాత్రి రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, ఏనుగు రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రజలకు ఏ కష్టం వచ్చినా మన సీఎం రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ఆదుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ. లకే గ్యాస్ సిలిండర్ ఇలా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు లబ్ధి చేకూరుతున్నాయని వారు వివరించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పలు రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందుతాయని వారు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపి నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, డిసిసిబి డిలీగెట్ యలమంచిలి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, కర్క అశోక్, అడప సాయిలు, తీగుళ్ల గంగామణి రాజా వరప్రసాద్, సయ్యద్ ముల్తాని, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం : కాంగ్రెస్ ఇంచార్జి పి వినయ్ రెడ్డి

**- కాంగ్రెస్‌లో చేరిన - నందిపేట్ మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు జావీద్ - మండల ఉప సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గోపు ముత్యం**





**ప్రజా జ్యోతి/నందిపేట్** ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు, ఖుదాన్పూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ జావిద్ నాయకత్వంలో వివిధ గ్రామాల మస్జీద్ కమిటీ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ ని వీడి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి వీరిని పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటి మండల అధ్యక్షుడు జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులయి, దేశం లో గల హిందూ ముస్లిం భాయి-భాయి %d% గంగ జామున తహజీబ్ పరంపర కొనసాగాలంటే జాతీయ స్థాయిలో గల సెక్యులర్ పార్టీ నేత రాహుల్ గాంధీ కి ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీలు మద్దతు ఇచ్చే సమయం వచ్చింది కావున పార్టీలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు. వినయ్ రెడ్డి మాట్లాడుతూ తన పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి జగిత్యాల జీవన్ రెడ్డి పై నమ్మకం తో కాంగ్రెస్ లో చేరిన మండల ముస్లిం కమిటీ నేతలకు, ఉప సర్పంచ్ ల ఫారం మాజీ అధ్యక్షుడు గోపు ముత్యం తో కలిసి జాయిన్ అయినా బజార్ కొత్తూరు గ్రామం నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని అందరికి సమాన ప్రాధాన్యత ఇస్తదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ , మాజీ కో-ఆప్షన్ %d% మాజీ సర్పంచ్ మజరుద్దిన్,సొసైటీ చైర్మన్ బొంకెమ్ గంగారెడ్డి, మండల కమిటీ ఉపాధ్యక్షులు మొయిన్, ఫరీద్ వివిధ గ్రామాల మస్జీద్ కమిటీ అధ్యక్షులు, పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఇసుబ్, ఖదీర్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం: మాజీ ఎంఎల్‌సి అరికేల నర్సారెడ్డి



**డొంకేశ్వర్ ప్రజాజ్యోతి** ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ నిరుపేదల కోసం ఏర్పాటు చేసిందని గుర్తు చేస్తూ దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని మాజీ ఎం ఎల్ సి అరికేల నర్సారెడ్డి దత్తపూర్, నుత్పాల్లి, మారంపల్లి,గంగసరం గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలను కలిసి కాంగ్రెస్ పథకాలు వివరించి చేయి గుర్తు కి ఓటు వేసి తటిపత్రి జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ నిరుపేదల కోసం ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ అధికారం లోనికి రాగానే ఉపాధి కూలి 400 కు పెంచుతాం అని నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని -మహిళలకు త్వరలోనే 2500 రూపాయలు ఇస్తామని తెలిపారు ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, గంగారెడ్డి, భోజ రెడ్డి శ్యామ్ గౌడ్ వెంకటరమణ, చందు నాగరాజు బొర్రన్న చిన్న భూమన్న స్రవంతి తదితరులు పాల్గొన్నారు

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

దత్తాపూర్ గ్రామా రాజకీయ కురువృద్ధుడు సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మోహన్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, భోజ రెడ్డి వెంకటరమణ శ్యామ్ గౌడ్ బొర్రన్న, నాగరాజు కొట్టే చిన్న భూమన్న ఎన్న గోపి రాజన్న తదితరులు పాల్గొన్నారు

# కోటగిరి మండల కేంద్రంలోని తామర చెరువు వద్ద ఉపాధి హామీ కూలీల వద్ద జహీరాబాద్ ఎంపీని గెలిపించండి

**కోటగిరి ,మే 10, ప్రజా జ్యోతి**
కోటగిరి మండల కేంద్రంలోని దామరచెరువులో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పనిచేసే దగ్గర నీటి సౌకర్యాలు ఉన్నాయా లేదా వైద్య సదుపాయం అందుబాటులో ఉందా లేదా ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం హెూలీ ఎంత వస్తుందని అడిగి వివరాలు తెలుసుకున్నారు రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి కింద వారికి లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుంది అన్నారు కౌలు రైతుల కూడా 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు నేను ఎంపీ హయాంలో ఉన్నప్పుడు బోధన్ నుంచి బీదర్ వరకు రైలు మార్గానికి ప్రతిపాదనలు చేశానన్నారు రైలు మార్గం ఏర్పడితే ఇండస్ట్రీస్ మార్కెట్ పెరుగుతుందని నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని ఆయన వివరించారు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారంటీలు పూర్తి చేసిన ఘనత స్వల్ప కాలంలోనే దక్కిందన్నారు ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత హామీ ఇచ్చినా అని ప్రజలకు నెరవేరుస్తామని భరోసాన్ని కల్పించారు ఎంపీ జహీరాబాద్ సురేష్ షట్కార్ ను ప్రతి గ్రామంలో 70 నుంచి 80 శాతం ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి చేయడం మా వంతు అని అన్నారు కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి కోటగిరి బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షాహిద్, కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, ఎంపీటీసీ కొట్టం మనోహర్,

# సిపిఐ ఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఏ రాజ్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం

**కోటగిరి, మే 10, ప్రజా జ్యోతి**
సిపిఐఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఎర్రాజు పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మరియు చెరువులోని ఉపాధి హామీ కూలీల వద్దకు పోయి ప్రచారం చేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యదర్శి. ఏషాల గంగాధర్. కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంలో పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలమై అందుకని రాష్ట్ర ఎన్నికలలో టిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పినారు పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజెపికి కూడా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపిస్తారు మరియు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తదని అన్నారు బిజెపి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమ ఇచ్చిన హామీలను పేటీఎం కూడా అమలు చేయలేదు పేదలకు 15 లక్షలు పాతవి ఇస్తామన్నారు ఇవ్వలేదు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు అన్నారు వాటిని ఇవ్వలేదు అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ ఇంటింటికి



ఉద్యోగం అన్నారు ఇవ్వలేదు ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అని వాటిని కూడా ఇవ్వలేదు ఇట్లా అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేయడం మూలంగా ఈరోజు ప్రజలు ఆ రెండు పార్టీలు నమ్మకుండా కాంగ్రెస్ను నమ్ముతున్నారు కాబట్టి దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయినటువంటి కాంగ్రెస్ పార్టీని వామపక్ష పార్టీలను ఇతర పార్టీలను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య కుప్పిరియాల. ఆసరి లింగం. దర్జీ శ్రీనివాస్. లాయర్.గంగారెడ్డి సాయ రెడ్డి విజయ్ పాల్గొన్నారు..

# బీజేపి తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 10**
బిఆర్ఎస్ మాక్లూర్ మండల అధ్యక్షుడు బదుగు సత్యనారాయణ శుక్రవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.నిజామాబాద్ ఎంపీ అరవింద్ సమక్షంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్యనారయణ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీ లో చేరడం జరిగిందన్నారు.ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఎంపీ అరవింద్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని అందుకే పార్టీ లో చేరినట్లు తెలిపారు.వీరితో పాటు ఒడ్యాట్ పల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్,రాములు,ఇతరులు 50 మంది చేరారు.ఈ కార్యక్రమంలో మదన్ పల్లి ఎంపీటీసీ ఒడ్డేన్న,మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్,బొజన్న, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 10:**
నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లోని పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ శుక్రవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు



స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లోకనీస వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీల వద్ద పోచారం శ్రీనివాస్ రెడ్డి విస్తృత ప్రచారం

**కోటగిరి, మే 10, ప్రజాజ్యోతి**



బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలోని కోడిచెర్ల,హంగార్గా, శుక్రవారం ప్రచారం లో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు వద్ద వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేసిన అమలు గురించి వివరించారు గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, గాలి అనీల్ కుమార్ గారి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం లో అత్యధిక మెజార్టీ తో గెల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు ఎజాస్ ఖాన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ- రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 10:**రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి చెందాలంటే అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని చెరువులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి యొక్క నాయకత్వాన్ని బలపరచాలంటే, కాంగ్రెస్ పార్టీకి ' హస్తం' గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఉపాధి పథకాన్ని కాంగ్రెస్ నిరుపేదల కోసం ఏర్పాటు చేసిందని, అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు 400 రూపాయల వరకు పెంచుతారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిరుపేదలకు, రైతులకు వారి సంక్షేమం కోసం అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్, సాయ రెడ్డి, జావిద్, సాయిబాబా గౌడ్, ఇంద్రారెడ్డి, సాయ గౌడ్, శేఖర్, పోచయ్య, శీను, వెంకట్, వేణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పలువురు సీనియర్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక

**సిరికొండ, మే 10 (ప్రజా జ్యోతి)**



మండలంలోని చిన్న వాల్వుట్ గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్తలు శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు అనంతరం వారు మాట్లాడుతూ రూరల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు తమ ఆశలు ఆవిరి అయ్యాయని తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో రొండ్ల సాయి రెడ్డి, ప్యాట్ల లింబాద్రి,అవుసుల బాబు ప్రసాద్, గంగారెడ్డి, దడివే దాసు, పులి రాము, బాదాల ప్రవీణ్, మేర గంగాధర్, జక్కు జోసెఫ్, జక్కు విల్సన్ ,చాకలి సుదర్శన్, జింక మోహన్, దడివె చిన్న గణేష్, జక్కు నిఖిల్, బీసీ గంగారాం, మైలారం మహేందర్రెడ్డి, మోనాయి గారి భాస్కర్ రెడ్డి, నల్ల రమేష్, నూతి పల్లి రవి తదితరులు పార్టీలో చేరారు.